నవ వనం

ప్రకృతితో మమేకం



సాక్షి,మేడ్చల్‌జిల్లా: గ్రేటర్ శివారు పురపాలక సంఘాలు, పంచాయతీల్లోని పట్టణ, పల్లె ప్రకృతి వనాలు (పార్కులు) నగర వాసులకు ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యాన్ని పంచుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణంలో నెలకొంటున్న మార్పులతో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి వనాలు (పార్కులు) ఎంతగానో తోడ్పాటునందిస్తున్నాయి. ఈ పార్కుల్లో సేదా తీరేందుకు వాకింగ్ పాత్‌లు, సిమెంట్ బెంచీలు, చిల్డ్రన్ కార్నర్స్ ఉన్నాయి. వివిధ ఆకృతులలో చెట్లను నాటిన విధానం ఆకట్టుకుంటోంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్ ఈ పార్కుకు వస్తున్నారు.

జిల్లాలో 215 పట్టణ ప్రకృతి వనాలు

జిల్లాలోని 13 పురపాలక సంఘాల్లో 215 పట్టణ ప్రకృతి వనాలు ఉన్నాయి. బోడుప్పల్ కార్పొరేషన్‌లో 18 పట్టణ ప్రకృతి వనాలు ఉన్నాయి. పీర్జాదిగూడలో 22, నిజాంపేటలో 15, జవహర్‌నగర్‌లో ఆరు, దమ్మాయిగూడలో 18, దుండిగల్‌లో 42, ఘట్‌కేసర్‌లో 18, గుండ్లపోచంపల్లిలో 14, కొంపెల్లిలో12, మేడ్చల్‌లో 09, నాగారంలో 15, పోచారంలో 18, తూముకుంటలో 08 పట్టణ ప్రకృతి వనాలు ఉన్నాయి. పురపాలక సంఘాలు వీటి నిర్వహణను చూసుకుంటున్నాయి.

జిల్లాలో 81 పల్లె ప్రకృతి వనాలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఐదు మండలాలలోని 61 పంచాయతీల పరిధిలోని 200 ఎకరాల్లో 81 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. శామీర్‌పేట మండలంలో 11, ఘట్‌కేసర్ మండలంలో 17, కీసర మండలంలో 11, మూడు చింతలపల్లి మండలంలో 17, మేడ్చల్ మండలంలో 22 పల్లె ప్రకృతి వనాలు (పార్కులు) ఉన్నాయి. ఈ పార్కుల నిర్వహణ సంబంధిత గ్రామ పంచాయతీ చూసుకుంటుంది. డీపీఓ, డీఆర్డీఏ, మున్సిపల్ కమిషనర్లు, ఫారెస్టు, జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తోంది. ఉపాధిహామీ పథకం నిధులు వెచ్చించి ఎకరానికి 2,500 మొక్కల చొప్పున నాటారు.

శివారుల్లో ఏడు అర్బన్ లంగ్స్ స్పెస్ (పార్కులు)లు

- మేడిపల్లి ఫారెస్టు బ్లాకులో 100 ఎకరాల్లో శాంతివనం
- కండ్లకోయలోని ఆక్సిజన్ పార్కు.
- దూలపల్లి ఫారెస్టు బ్లాకులోని ప్రశాంత వనం
- బహదూర్‌పల్లి ఫారెస్టు బ్లాక్‌లో 50 ఎకరాల అర్బన్ లంగ్స్ స్పెస్ (పార్కు)
- నారపల్లిలోని భాగ్యనగరం నందన వనం పార్కు
- నాగారం ఫారెస్టు బ్లాకులోని 70 ఎకరాల్లో పార్కు
- నారపల్లి-పర్వాతాపూర్ ఫారెస్టు బ్లాకులోని 60 ఎకరాల్లో అర్బన్ లంగ్స్ స్పెస్ (అర్బన్ పార్కులు)లు చిన్నపిల్లలు, టూరిస్టులకు ఎంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.
- ఒక్కోక్క అర్బన్ లంగ్స్ స్పెస్ (అర్బన్ పార్కు) నిర్మాణానికి సంబంధించి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు జిల్లా అటవీ శాఖ ఖర్చు చేస్తోంది.





అన్నీ మంచే జరగాలయా..

..అని వేడుకుంటూ భక్తులు కొత్త సంవత్సరం మొదటి రోజు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొత్త ఏడాది మొదటిరోజు భగవంతుడిని దర్శించుకుంటే ఏడాది పాటు అంతా మంచి జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. దీంతో ఆదివారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వరుడి దేవాలయం, చీర్యాల లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసి స్వామివార్ల దర్శన భాగ్యం కల్పించారు. సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉండటంతో జోన్ పరిధిలోని ఆలయాలను ముస్తాబు చేశారు. చీర్యాల దేవాలయంలో ఉత్తరద్వార దర్శనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తెలిపారు.





చీర్యాల లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న వేద పండితులు, పాల్గొన్న భక్తులు







లక్ష దీపార్చన

మేడ్చల్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో అర్చక గురుస్వామి కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు చేసి లక్షదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో దీపాలను వెలగించారు.









క్లుప్తంగా

బీజేపీని మరింత బలోపేతం చేయాలి

- మేడ్చల్ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి

మేడ్చల్: మేడ్చల్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అన్ని గ్రామాలలో సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. బూత్‌స్థాయి కమిటీల నుంచి గ్రామస్థాయి కమిటీల వరకు విస్తృతంగా పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ప్రతీ కార్యకర్త గ్రామాలలో నిత్యం కష్టపడాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను అధిష్టానం గుర్తిసుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచయ్య, జగన్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, శ్రీరాములు, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



మేడ్చల్: మండల బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రటరిగా మండలంలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన హరిబాబురెడ్డి నియమితులయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని హరిబాబురెడ్డి అన్నారు.

బీజేపీ నుంచి రమేష్ గుప్తా సస్పెండ్

మేడ్చల్: పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేస్తూ.. మండల, నియోజకవర్గ, జిల్లా పార్టీ నాయకులను విమర్శిస్తున్న బీజేపీ నాయకుడు రమేష్‌గుప్తాను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. నూతన్‌కల్ గ్రామానికి చెందిన రమేష్‌గుప్తాను పలుమార్లు వారించినా ఆయన తన పద్ధతి మార్చుకోకుండా పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి ప్రవర్తించడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

జవహర్‌నగర్: ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా జమ్మిగడ్డ నెహ్రూనగర్‌లో నివసించే వేముల సత్యనారాయణ, పద్మల కుమారుడు (20) యాప్రాల్‌లోని అపోలో ఫార్మసీలో ఉద్యోగం చేస్తున్నాడు. మధు మద్యానికి బానిసయ్యాడు. శనివారం ఇంటికి వస్తున్నానని ఇంట్లో చెప్పడంతో ఎదురుచూసిన కుటుంబసభ్యులు రాకపోవడంతో నిద్రపోయారు. ఆదివారం ఉదయం లేచిచూసేసరికి ఇంటి ఆవరణలో సీలింగ్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మధు మృతిపై కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అభినందన

అల్వాల్: ప్రేయర్ పవర్ చర్చి క్యాంపస్ నాగిరెడ్డి గూడెం అజీజ్‌నగర్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు వెంకటాపురం బ్రాంచ్ ప్రేయర్ పవర్ చర్చి వారు పోవడానికి అల్వాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దశ్మంత్‌రెడ్డి బస్సు సౌకర్యం కల్పించడంతో అభినందించారు.

కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం



జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ లిమిటెడ్ వద్ద సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హాజరై సీఐటీయూ జెండా ఎగురవేశారు. అంతకు ముందు చెన్నాపురం చౌరస్తా నుంచి డంపింగ్‌యార్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెత్తను తరలించే వాహన డ్రైవర్లు, హెల్పర్లు, మెకానిక్‌లతో కలిసి ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్ట్ యూనియన్ సీఐటీయూతో నూతన అనుబంధ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఎంతో దుర్వాసనను కూడా లెక్కచేయకుండా హైదరాబాద్ నగరంలోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు వాహనాల ద్వారా తరలిస్తూ అందమైన నగరంగా మార్చుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సీపీఎం నాయకులు డీజీ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నూతన కమిటీ

ప్రధాన కార్యదర్శిగా రమేష్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా కుమారస్వామి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, సభ్యులుగా అజయ్, మస్తాన్, శ్యామ్‌రాజ్, సతీష్, బాలకృష్ణ, మల్లేష్, రవీందర్ తదితరులను ఎన్నుకున్నారు.

ఆనందమానందమాయె..

గ్యాప్ తర్వాత న్యూ ఇయర్ వేడుకలాయె..



ఘట్‌కేసర్: జెడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



మేడ్చల్: రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



పోచారం: ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్ వెంకటేశ్









మంత్రి మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్‌కు చెందిన ప్రజాప్రతినిధులు

కరోనా మహమ్మారి భయంతో ప్రజలు రెండేళ్లుగా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్న విషయం విదితమే. కానీ ఈసారి ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ప్రజలు స్వచ్ఛందంగా బయటకి వచ్చి అందరితో కలిసి కొత్త సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. చాలా గ్యాప్ తర్వాత వచ్చిన న్యూ ఇయర్ వేడుకల్లో గతంలో కంటే ఎక్కువ ఉత్సాహంతో పాల్గొన్నారు. శనివారం అర్ధరాత్రి వరకు వేడుకల్లో మునిగితేలిన ప్రజలు ఆదివారం బంధువులు, స్నేహితులను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్ల ముంగిట రంగవల్లులు వేసి 2023కి స్వాగతం పలికారు.



తాగారు.. పట్టుబడ్డారు..

మేడ్చల్: కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా మందుబాబులు తాగి రోడ్లపై యథేచ్ఛగా తిరిగారు. మేడ్చల్ పోలీసులు అడుగడునా డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడంతో 77 మంది పట్టుబడ్డారు. ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

సేవా పనులతో మొదలెట్టారు..

పోచారం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలోని పిల్లలకు శ్రీరాజమాత ఫౌండేషన్ స్థాపకుడు ఉదయ్‌రెడ్డి తినుబండారాలను పంపిణీ చేశారు. అలాగే అన్వర్ పాషాచే చిరు వ్యాపారం పెట్టించి జీవనోపాధి కల్పించాలనే సంకల్పంతో రూ.25వేలు నగదు అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి రూ.15వేలను అందజేశారు. అదే విధంగా యమున చదువు కోసం రూ.5వేలు ఇస్తానని మొదటి విడతగా రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాములుగౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వికలాంగుల అసోసియేషన్ ప్రతినిధులు మొక్క ఉపేందర్, ఆకుల లింగమల్లు, రాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లులు.. రంగవల్లులు

ఘట్‌కేసర్: నూతన సంవత్సరం సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు రంగులతో ముగ్గులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. మహిళలు ఇళ్లలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుకుంటూ కొందరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇరుగుపొరుగు వారికి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.







చదువుతోనే జ్ఞానం.. జ్ఞానంతో రాజ్యం



అంబేడ్కర్ పూలమాల కార్యక్రమంలో హనుమాన్, ఈశ్వర్, సురేశ్ తదితరులు

ఘట్‌కేసర్: చదువుతో జ్ఞానం.. జ్ఞానంతో రాజ్యం.. రాజ్యంతో అట్టడుగు వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు విప్పర్ల హనుమాన్, గురుకుల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, సురేశ్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం నిర్వహించిన పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కుల, మత, లింగ బేధం లేకుండా ప్రబుద్ధ భారత్ నిర్మాణానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, మేకల దాసు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, చందు, హరిమోహన్‌రెడ్డి, సత్యం, మైసయ్య, రామరావు, నర్సింహ, రాందాసు, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

మల్లాపూర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ హోసన్నా, నెహ్రూనగర్‌లోని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విజయ్‌కుమార్, చిన్న దుర్గయ్య, బాబు, పీఆర్ పాండు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు వేదపండితుల ఆశీర్వచనం

కీసర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కీసరగుట్ట దేవాలయ వేదపండితులు ఆదివారం మంత్రి చామకూర మల్లారెడ్డికి స్వామివారి ఆశీర్వచనంతో పాటు మహాప్రసాదాన్ని అందజేశారు. అదే విధంగా టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి నివాసానికి తరలివెళ్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం ఉమాపతి, ఈఓ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మాధురి, ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు తటాకం రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



